నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES




చండూరులో రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించి కుర్చీలో ఆర్డీఓను కూర్చోబెడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## సీఎం కేసీఆర్ నాయకత్వమే

# శ్రీరామరక్ష

### మునుగోడు ఉప ఎన్నికల హామీలన్నీ అమలు

**10 నెలల్లో రూ.550 కోట్ల అభివృద్ధి పనులు**

**పనిచేసే వారికే మరోసారి అవకాశం ఇవ్వాలి**

**ఫ్లోరైడ్‌ను తరిమి సురక్షిత తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే**

**మరో మోసానికే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు**

**అభివృద్ధి నిరోధకుడు రాజగోపాల్‌రెడ్డి**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**చండూరులో ఆర్డీఓ, గుడిపల్లిలో తాసీల్దార్ కార్యాలయాలు ప్రారంభం**

అన్ని రంగాల్లో అభివృద్ధి, సంబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యాయని, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10 నెలల కాలంలోనే వేగంగా అభివృద్ధి పనులు చేయించారని తెలిపారు. రెవెన్యూ డివిజన్‌గా మారిన చండూరులో ఆర్డీఓ ఆఫీస్, కొత్త మండలంగా ఏర్పాటైన గుడిపల్లిలో తాసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. దేవరకొండ, పీఏపల్లి, మునుగోడు, నాంపల్లి మండలాల్లో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించి ఫ్లోరైడ్ భూతాన్ని పారదోలిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. వెనుకబడిన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు- రంగారెడ్డి, డిండి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తవుతున్నాయని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత మునుగోడు నియోజకవర్గంలో రూ.550 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, పనిచేసే వారికే మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడని, లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడిపే ఆయనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

– చండూరు/ దేవరకొండ, అక్టోబర్ 4

8లో..



మిర్యాలగూడ మండలం కాల్వపల్లి తండాలో మహిళకు బతుకమ్మ చీరెను అందిస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

2లో..

**మహిళల ఆర్థిక పురోభివృద్ధికి రుణ సాయం**

**భరోసాగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం**

**బతుకమ్మ చీరెల పంపిణీలో శాసన మండలి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

## జిల్లా ఓటర్లు 14,26,480

**పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం**

### ఓటరు తుది జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం

**నాలుగు నియోజకవర్గాల్లో మహిళలదే పైచేయి**

**దేవరకొండ, మునుగోడులోనే పురుష ఓటర్లు ఎక్కువ**

**రెండు నెలల్లోనే 41,955 మంది కొత్తగా ఓటు నమోదు**

**మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1766**

**మరికొద్ది రోజుల పాటు ఓటరు నమోదుకు ఛాన్స్**



వచ్చే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. నల్లగొండ జిల్లాలో మొత్తం 14,26,480 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 7,08,924, మహిళలు 7,17,436 మంది ఉన్నారు. వీరితోపాటు 120 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటరుగా నమోదు చేసుకున్నారు. పురుషుల కంటే 8,512 మంది అధికంగా మహిళా ఓటర్లు నమోదు కావడం గమనార్హం. కొత్త ఓటర్ల నమోదు చేసుకోవడానికి నామినేషన్ల దాఖలు తుది గడువుకు 10 రోజుల ముందు వరకు అవకాశం కల్పించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 4(నమస్తే తెలంగాణ)

3లో..

## కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మరు

**ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం**

**కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయం**

**ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్**

**తుంగతుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం**

3లో..



తుంగతుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు తదితరులు

## తుంగతుర్తికి మరో రెండు మార్కెట్లు

**రైతుల కోసం తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెంలో నిర్మించిన ప్రభుత్వం**

**కాళేశ్వరం జలాల రాకతో పెరిగిన పంటల ఉత్పత్తి**

**రైతులకు తగ్గనున్న దూరభారం**

5లో..



జాజిరెడ్డి గూడెంలో నిర్మించిన వ్యవసాయ సబ్ మార్కెట్